www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 69 | హైదరాబాద్ | మంగళవారం | 27-05-2025 | పేజీలు: 04 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## కేటీఆర్‌కు అవినీతి నిరోధకశాఖ నోటీసులు

**సిద్దిపేట పవర్, తెలంగాణ బ్యూరో:**



భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్‌కు అవినీతి నిరోధక శాఖ అధికారులు నోటీసులు జారీ చేశారు. భారాస ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా ఈ కేసులో ఈ నెల 28న విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే, నెలాఖరులో యూకే, అమెరికా పర్యటన షెడ్యూల్ ఇప్పటికే ఖరారైనందున.. తిరిగి వచ్చిన తర్వాత హాజరవుతానని కేటీఆర్ బదులిచ్చారు.

"రాజకీయ వేధింపుల్లో భాగంగానే నోటీసులు ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ కక్ష సాధింపు కోసం తహతహలాడుతున్నారు. 48 గంటల క్రితం ఈడీ ఛార్జ్‌షీట్‌లో రేవంత్ పేరు వచ్చింది. అందుకే ఆయన కక్ష పూరిత చర్యలకు పాల్పడుతున్నారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా విచారణకు సహకరిస్తాను" అని కేటీఆర్ పేర్కొన్నారు. నోటీసులపై ఏసీబీకి లిఖిత పూర్వక సమాచారమిచ్చినట్లు ఆయన తెలిపారు.

# ఆ 20 మంది ఎక్కడ?

- సమీర్ ఇంట్లో సమావేశమైన కుత్రాళ్లెవరు?
- శిక్షణ పొందిన వారంతా ఉగ్రవాదులేనా?
- వరంగల్ ఫర్హాన్, యూపీ బాదర్ ఎక్కడ?
- రాష్ట్ర ఇంటెలిజెన్స్‌ను తొలిచేస్తున్న ప్రశ్నలు
- ఉగ్ర కుట్రలో వీరంతా భాగస్వాములేనా?
- ఉగ్ర కుట్రలపై నిఘా పెట్టలేని ఇంటెలిజెన్స్!
- ఆ స్లీపర్ సెల్స్ గుట్టు కనిపెట్టేందుకు తంటాలు



3

## ముందే పలకరించిన తొలకరి..

# ఎరువుల్లేవ్.. విత్తనాల్లేవ్



- కావాల్సిన యూరియా 4 లక్షల టన్నులు
- అందుబాటులో ఉన్నది 1.7 లక్షల టన్నులే
- అవసరమైన 2.4 కోట్ల పత్తి విత్తన ప్యాకెట్లకు
- సిద్ధంగా ఉన్నవి 40 లక్షల ప్యాకెట్లే
- పచ్చిరొట్ట విత్తనాలదీ అదే పరిస్థితి
- సీజన్ ముందుకు రావడంతో
- విత్తనాలు, ఎరువుల కోసం రైతుల ఎదురుచూపులు



## ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి..

03

## కేబినెట్ కూర్పు చేయాలని రాహుల్ గాంధీని కోరాం..



2

## కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని కేసీఆర్ అన్నారు..

- విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లన్నీ కాంగ్రెస్ పార్టీ హయంలోనివే..
- మిగులు విద్యుత్ ఉత్పత్తి ఉండేలా.. ప్రణాళికలతో ముందుకెళ్తున్నాం..
- కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని కేసీఆర్ అన్నారు: డిప్యూటీ సీఎం భట్టి



3



2

## పాక్ ద్వేషంతో బతుకుతోంది..

- నుదిట సిందూరాన్ని తుడిచిన వాళ్లను మట్టిలో కలిపేశాం
- గుజరాత్‌లోని భుజ్‌లో జరిగిన ర్యాలీలో మోడీ వ్యాఖ్య

## దేశానికే ఆదర్శంగా తెలంగాణ..

### ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్ల నియామకం..

- ట్రాన్స్ జెండర్లతో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సమావేశం..
- ట్రాఫిక్ అసిస్టెంట్లుగా నిధులు నిర్వహిస్తున్న ట్రాన్స్ జెండర్లు సత్తా చాటుతున్నారు..



2

# మనోడు ఎవడో... వెన్నుపోటు పొడిచేదెవరో తెలిసింది

- మన పార్టీ నుంచి వెళ్లిన 10 మంది ఎమ్మెల్యేలను ఉప ఎన్నికల్లో ఓడించాలి..
- ఈ శతాబ్దపు అతి పెద్ద మోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అభయహస్తం హామీ..
- సీఎం మాటలు వింటుంటే ఆయన మానసిక స్థితి మీద అనుమానం కలుగుతుంది: కేటీఆర్



3

## మోడీ పదేళ్లు ప్రధానిగా ఉన్నా..

# బీసీలకు మాత్రం మేలు చేయడం లేదు

- కాంగ్రెస్ ఒత్తిడితోనే కేంద్రం కులగణన చేయబోతుంది..
- త్వరలోనే రాహుల్ గాంధీకి ధన్యవాద సభ ఏర్పాటు చేస్తాం..



2

## కేంద్రం, రాష్ట్రం

# దొందూ దొందే..

### ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీపై నిర్లక్ష్యం

- ఏడాదైనా పురోగతి శూన్యం
- భూములున్నా పట్టింపులేదు
- ప్రాజెక్టు పూర్తయితే
- 1.74 లక్షల ఉద్యోగాలు




2

## చంద్రబాబు చేతిలో సీఎం రేవంత్

# ఓ కీలుబొమ్మ..

- సూర్యాపేట జిల్లాలో తడిసిన ధాన్యం రాశులని పరిశీలించిన జగదీష్ రెడ్డి..
- బీఆర్ఎస్ పాలనలో కృష్ణా జలాలను సమర్థవంతంగా వాడుకున్నాం..
- ప్రధాని సహకారంతో చంద్రబాబు కృష్ణా జలాలను తరలించుకుపోతున్నారు



3

# కేంద్రం, రాష్ట్రం దొందూ దొందే..

## ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీపై నిర్లక్ష్యం

- **ఏడాదైనా పురోగతి శూన్యం**
- **భూములున్నా పట్టింపులేదు**
- **ప్రాజెక్టు పూర్తయితే 1.74 లక్షల ఉద్యోగాలు**

**హైదరాబాద్, మే 26(సిద్దిపేట పవర్):**

రాష్ట్ర పారిశ్రామిక రంగం విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి దొందూ దొందే అన్నట్టుగా తయారైంది. ఎవరికివారు ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తుండడంతో తెలంగాణలో పారిశ్రామికరంగం పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. నిధుల లేమితో రాష్ట్ర ప్రభుత్వం నూతన పారిశ్రామికవాడల ఏర్పాటును పూర్తిగా విస్మరించగా.. కేంద్ర ప్రభుత్వం కేవలం ప్రకటనలకే పరిమితమైంది. జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీ వ్యవహారమే ఇందుకు నిలువెత్తు నిదర్శనం. తయారీ రంగంలో దేశాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎన్ఐసీడీపీ)ను చేపట్టింది.

ఇందులో భాగంగా వివిధ ఇండస్ట్రియల్ కారిడార్ల పరిధిలో ఉండే నగరాలను దశలవారీగా ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీలుగా అభివృద్ధి చేస్తున్నారు. ఈ క్రమంలో నిరుడు ఆగస్టులో 12 ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీలను మంజూరు చేశారు. ఆ జాబితాలో జహీరాబాద్‌కు చోటు కల్పించారు. దీంతో కేంద్రం ఇప్పటివరకు మొత్తం 20 ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీలను మంజూరు చేసినట్టయింది. వాటిలో ధోలేరా స్పెషల్ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్ (గుజరాత్), ఔరంగాబాద్ ఇండస్ట్రియల్ టౌన్‌షిప్ లిమిటెడ్ (మహారాష్ట్ర), గ్రేటర్ నోయిడా ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రియల్ టౌన్‌షిప్ (ఉత్తరప్రదేశ్), విక్రమ్ ఉద్యోగ్‌పురి ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రియల్ టౌన్‌షిప్ (మధ్యప్రదేశ్) ఇప్పటికే పూర్తయ్యాయి. ఈ 4 గ్రీన్‌ఫీల్డ్ ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీలు 20.5 బిలియన్ డాలర్ల పెట్టుబడుల సామర్థ్యాన్ని కలిగివున్నాయి.

**1.74 లక్షల ఉద్యోగాలు వచ్చే ప్రాజెక్టుపై నిర్లక్ష్యం**

రాష్ట్ర ప్రభుత్వం భూములను సమకూర్చితే స్మార్ట్‌సిటీ అభివృద్ధికి అవసరమైన నిధులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తుంది. తద్వారా నివాస ప్రాంతాలు, కంపెనీల ఏర్పాటుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడతారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడంలేదు. హైదరాబాద్‌నాగపూర్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా మం జూరైన జహీరాబాద్ స్మార్ట్‌సిటీని మొదటి దశలో రూ.2,361 కోట్లతో 3,245 ఎకరాల్లో అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. తద్వారా రూ.10 వేల కోట్ల పెట్టుబడులతోపాటు 1,74,000 ఉద్యోగాలు లభిస్తాయని అంచనా. ఆటోమొబైల్, ట్రాన్స్‌పోర్ట్, ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్‌తోపాటు మెటల్స్, నాన్‌మెటాలిక్ మినరల్స్, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర పరిశ్రమలకు అనువుగా ఉండేలా జహీరాబాద్ స్మార్ట్‌సిటీని సిద్ధం చేయాలని నిర్ణయించారు.




**కేసీఆర్ హయాంలోనే 8 వేల ఎకరాల సేకరణ**

నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ జోన్‌జహీరాబాద్ (నిమ్జ్) కోసం జహీరాబాద్, న్యాలకల్, జరాసంఘం మండలాల పరిధిలో 13,500 ఎకరాలు సేకరించాలని నిర్ణయించగా.. కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే దాదాపు 8 వేల ఎకరాల భూసేకరణ పూర్తయింది. దీనికి పర్యావరణ అనుమతులు కూడా లభ్యమయ్యాయి. కోర్టు కేసుల వల్ల కొన్నిచోట్ల భూసేకరణలో ఇబ్బందులు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని వాటిని పరిష్కరించాల్సి ఉన్నది. కాగా, స్మార్ట్‌సిటీకి అవసరమైన 3,000 ఎకరాలకుపైగా భూములు ఇప్పటికే సిద్ధంగా ఉన్నట్టు అధికారవర్గాలు చెప్తున్నాయి.

ప్రస్తుతం కేంద్రం మంజూరు చేసిన ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీ కూడా ఈ ప్రాంతంలోనే ఉన్నది. సంగారెడ్డి జిల్లాలోని న్యాలకల్, జరాసంఘం మండలాల్లోని 17 గ్రామాల్లో ఈ ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీని నిర్మించాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్టును మొత్తం రెండు దశల్లో 12,500 ఎకరాలకు విస్తరించాలన్న ప్రతిపాదనలున్నాయి. ఎన్ఐసీడీఐటీ ఫ్రేమ్‌వర్‌లో భాగంగా మొదటి దశలో 3,245 ఎకరాల్లో పనులు ప్రారంభించాల్సి ఉన్నది. అన్ని అనుకూలతలు, భూములు సిద్ధంగా ఉన్నా, కంపెనీల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలు ముందుకొస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ఈ ప్రాజెక్టు ముందుకు సాగడంలేదు.

## మోడీ పదేళ్లు ప్రధానిగా ఉన్నా.. బీసీలకు మాత్రం మేలు చేయడం లేదు

- **కాంగ్రెస్ ఒత్తిడితోనే కేంద్రం కులగణన చేయబోతుంది..**
- **త్వరలోనే రాహుల్ గాంధీకి ధన్యవాద సభ ఏర్పాటు చేస్తాం..**
- **మోడీ పదేళ్లు ప్రధానిగా ఉన్నా.. బీసీలకు మాత్రం మేలు చేయడం లేదు: వి. హన్మంతరావు**

**హైదరాబాద్, మే 26(సిద్దిపేట పవర్):**

కాంగ్రెస్ ఒత్తిడి వల్లే కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాడానికి హస్తం పార్టీ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగానే, ఇవాళ ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్లో ఓబీసీ ప్రతినిధులతో కీలక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశం ముగిసిన తర్వాత కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి. హన్మంతరావు మాట్లాడుతూ.. త్వరలోనే రాహుల్ గాంధీకి ధన్యవాద సభ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. భారత జోడో యాత్రలో రాహుల్ గాంధీ కీలక నిర్ణయం ప్రకటించాడు.. అధికారంలోకి వస్తే కులగణన చేస్తామని అప్పుడే వెల్లడించారు.. అందులో భాగంగానే.. దేశంలోనే మొట్ట మొదట తెలంగాణలో కులగణన చేశామని వి. హన్మంతరావు తెలిపారు.

ఇక, రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు జరుగుతాయని మాజీ ఎంపీ వి. హన్మంతరావు పేర్కొన్నారు. ఆలిండియా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో.. దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల నుంచి బీసీ నేతలను పిలిచి సమావేశం నిర్వహించారు.. అయితే, మోడీ పదేళ్లు ప్రధానిగా ఉన్నా.. బీసీలకు మాత్రం మేలు చేయడం లేదు అని ఆరోపించారు. ఓబీసీ ఎంపీల కన్వీనర్ గా మూడు సార్లు ప్రధానిని కలిశాను.. కులగణన చెయ్యాలని కోరాను.. కానీ, ఇప్పటి వరకు చేయలేదు.. త్వరలోనే కులగణన చేస్తామని చెప్పారని వీహెచ్ వెల్లడించారు.



## దేశానికే ఆదర్శంగా తెలంగాణ

### ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్ల నియామకం..

- **ట్రాన్స్ జెండర్లతో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సమావేశం..**
- **ట్రాఫిక్ అసిస్టెంట్లుగా నిధులు నిర్వహిస్తున్న ట్రాన్స్ జెండర్లు సత్తా చాటుతున్నారు..**

**హైదరాబాద్, మే 26(సిద్దిపేట పవర్):**

సచివాలయంలో ట్రాఫిక్ అసిస్టెంట్లుగా విధులు నిర్వర్తిస్తున్న ట్రాన్స్ జెండర్లతో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సమావేశం అయ్యారు. ఈ మీటింగ్ కు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్ తో పాటు ఇతర ఉన్నతాధికారులు హాజరు అయ్యారు. గత ఆరు నెలల క్రితం ప్రయోగాత్మకంగా 44 మందిని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. దేశంలో మొట్ట మొదటిసారిగా ట్రాఫిక్ అసిస్టెంట్గా ట్రాన్స్ జెండర్లను తీసుకుంది. కేవలం పది రోజుల్లోనే ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్ను నియమించి తెలంగాణ సర్కార్ రికార్డు సృష్టించింది.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ట్రాన్స్ జెండర్లు అంటే సమాజంలో చిన్న చూపు ఉందన్నారు. కానీ దాన్ని అధిగమించి ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లు తమ సత్తాను చాటారు.. ట్రాన్స్ జెండర్లకు అవకాశాలు కల్పిస్తే రాణిస్తామని ట్రాఫిక్ అసిస్టెంట్లు నిరూపించారు.. గత ఆరు నెలల్లో సకాలంలో విధులకు హాజరై తమ అంకిత భావాన్ని ప్రదర్శించారని తెలిపారు. ఎంతో క్లిష్టమైన ట్రాఫిక్ డ్యూటీని క్రమ శిక్షణతో వహిస్తున్నారు.. ప్రతి ఒక్కరిలో సమర్థత ఉంటుందని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న ట్రాన్స్ జెండర్లు గొప్ప ఉదాహరణగా నిలుస్తున్నారు.. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలోని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లను నియమించాం.. ఈ విషయాన్ని కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజస్థాన్ లోని ఉదయపూర్ లో నిర్వహించిన చింతన్ శివిర్ లో నేను ప్రత్యేకంగా ప్రస్తావించాను అని మంత్రి సీతక్క వెల్లడించారు.



# ముందే పలకరించిన తొలకరి.. ఎరువుల్లేవ్.. విత్తనాల్లేవ్

- **కావాల్సిన యూరియా 4 లక్షల టన్నులు అందుబాటులో ఉన్నది 1.7 లక్షల టన్నులే**
- **అవసరమైన 2.4 కోట్ల పత్తి విత్తన ప్యాకెట్లకు సిద్ధంగా ఉన్నవి 40 లక్షల ప్యాకెట్లే**
- **పచ్చిరొట్ట విత్తనాలదీ అదే పరిస్థితి**
- **సీజన్ ముందుకు రావడంతో విత్తనాలు, ఎరువుల కోసం రైతుల ఎదురుచూపులు**

**హైదరాబాద్, మే 26(సిద్దిపేట పవర్):**

తొలకరి చినుకు ముందే పలకరించడంతో రైతులు వ్యవసాయ పనులు మొదలుపెడుతున్నారు. అయితే, ఈ సీజన్‌కు అవసరమైన ఎరువులు, విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచడంలో వ్యవసాయ శాఖ విఫలమైందనే విమర్శలొస్తున్నాయి. రాష్ట్ర అవసరాలకు తగినంత స్థాయిలో ఎరువులు, విత్తనాలు ప్రస్తుతానికి అందుబాటులో లేవని తెలుస్తున్నది. ముఖ్యంగా యూరియా, పత్తి విత్తనాల కొరత ఏర్పడే అవకాశం ఉన్నదని వ్యవసాయ శాఖ అధికారులే ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ వానకాలంలో 1.34 కోట్ల ఎకరాల్లో పంటల సాగుకు వ్యవసాయ శాఖ ప్రణాళిక రూపొందించింది. ఇందులో అత్యధికంగా 66.8 లక్షల ఎకరాల్లో వరి, 6 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న, 50 లక్షల ఎకరాల్లో పత్తి, 9 లక్షల ఎకరాల్లో సోయా పంటలు సాగవుతాయని అంచనా వేసింది.

**యూరియా కొరత తప్పదా?**

ఈ సీజన్‌కు 9.8 లక్షల టన్నుల యూరియా అవసరమని అంచనా. అయితే ప్రస్తుతం ప్రైవేటు వ్యాపారులు, ప్రభుత్వం వద్ద కలిపి 3.17 లక్షల టన్నుల యూరియా మాత్రమే అందుబాటులో ఉన్నట్టు తెలిసింది. రైతులు ఎక్కువగా యూరియా కోసం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (ప్యాక్స్) మీద ఆధారపడతారు. ప్యాక్స్‌కు యూరియాను సరఫరా చేసే మార్క్‌ఫెడ్ వద్ద నిల్వలు అడుగంటినట్టు తెలిసింది. సీజన్‌కు ముందే మార్క్‌ఫెడ్ వద్ద సుమారు 4లక్షల టన్నుల బఫర్ స్టాక్ ఉండాలి. కానీ, శనివారం నాటికి 1.72 లక్షల టన్నుల యూరియా మాత్రమే అందుబాటులో ఉన్నది.

ఉండాల్సిన దాని కన్నా 2.28లక్షల టన్నులు తక్కువగా ఉన్నది. ఈ కొరతకు తోడు కేంద్రం నుంచి రావాల్సిన యూరియా రావడం లేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇటీవల పేర్కొన్నారు. ఏప్రిల్, మే నెలకు కలిపి 3.3 లక్షల టన్నుల యూరియా రాష్ట్రానికి రావాల్సి ఉండగా 1.72లక్షల టన్నులు మాత్రమే వచ్చింది. అంటే 1.58 లక్షల టన్నులు తక్కువగా వచ్చింది. ఈ విధంగా మార్క్‌ఫెడ్ బఫర్ స్టాక్ నిల్వలు తక్కువగా ఉండి, కేంద్రం నుంచి రావాల్సిన యూరియా రాకపోవడంతో రాష్ట్రంలో యూరియా కొరత తప్పదనే ఆందోళన వ్యవసాయ శాఖ అధికారుల్లో వ్యక్తమవుతున్నది. ఈ ప్రభావం సాగుపై పడుతుందని, రైతులకు ఇబ్బంది తప్పదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**విత్తనాలకూ కొరతే**

ఎరువులతోపాటు విత్తనాలకు కూడా కొ రత తప్పేలా కనిపించడం లేదు. ముఖ్యంగా గత సంవత్సరం మాదిరిగానే పత్తి, పచ్చిరొట్ట విత్తనాలకు తిప్పలు తప్పేలా లేవు. ఈ సీజన్‌లో 50లక్షల ఎకరాల్లో పత్తి సాగవుతుందని అంచనా వేశారు. ఇందుకోసం కనీసం కోటిన్నర పత్తి విత్తన ప్యాకెట్లు అవసరం. అయితే వ్యవసాయ శాఖ మాత్రం 2.4 కోట్ల పత్తి విత్తన ప్యాకెట్లు అందుబాటులో ఉంచేలా ప్రణాళిక రూపొందించింది. కానీ, ప్రస్తుతం 40 లక్షల విత్తన ప్యాకెట్లు మాత్రమే క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉన్నట్టు అధికారులు తెలిపారు. దీనికితోడు పచ్చిరొట్ట విత్తనాల విషయంలోనూ ఇదే పరిస్థితి నెలకొన్నది.

ప్రభుత్వం 1.94 క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలను అందుబాటులో ఉంచాలని ఆదేశిస్తే.. విత్తనాభివృద్ధి సంస్థ 97 వేల టన్నులకు మా త్రమే ప్రణాళిక రూపొందించింది. ఇందులో ప్రస్తుతం సగం విత్తనాలే క్షేత్రస్థాయికి చేరినట్టు తెలిసింది. పలు జిల్లాల్లో రైతుకు పచ్చిరొట్ట విత్తనాలు ఒక్క సంచి మాత్రమే ఇస్తున్నట్టు సమాచారం. అది కూడా క్యూలైన్లలో నిలబడితే గానీ లభించడం లేదని చెప్తున్నారు.






**ముందుకొచ్చిన సీజన్**

గతంతో పోల్చితే ఈ ఏడాది సీజన్ చాలా ముందుకొచ్చింది. సాధారణంగా జూన్ మొదటి వారంలో కేరళను తాకే రుతుపవనాలు ఇప్పటికే వచ్చేశాయి. రాష్ట్రవ్యాప్తంగా తొలకరి జల్లులు కురుస్తున్నాయి. దీంతో రైతులు పంటల సాగుకు సన్నద్ధమవుతున్నారు. అధికారులు మాత్రం మారిన వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వేగంగా కదలడం లేదు. జూన్ ప్రణాళిక ప్రకారమే పనిచేస్తున్నారు. ఇప్పుడు సీజన్ సుమారు 20 రోజులు ముందుకు రావడంతో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సరఫరా చేసేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## పాక్ ద్వేషంతో బతుకుతోంది..

- **నుదిట సిందూరాన్ని తుడిచిన వాళ్లను మట్టిలో కలిపేశాం**
- **గుజరాత్‌లోని భుజ్‌లో జరిగిన ర్యాలీలో మోడీ వ్యాఖ్య**

**గుజరాత్, మే 26(సిద్దిపేట పవర్):**

మన సోదరీమణుల సిందూరాన్ని తుడిచిపెట్టిన వాళ్లను మట్టిలో కలిపేశామని ప్రధాని మోడీ అన్నారు. గుజరాత్‌లోని భుజ్‌లో జరిగిన ర్యాలీలో ప్రధాని మోడీ ప్రసంగించారు. ఈ సందర్భంగా మరొకసారి పాకిస్థాన్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. సిందూర్ అనేది వివాహానికి సంకేతమని.. దానిని తుడిచివేయడం అంటే వైధవ్యాన్ని సూచిస్తుందన్నారు. మన సోదరీమణుల నుదిట నుంచి దాన్ని తుడిచేసే ధైర్యం చేసిన వాళ్లను ఖతం చేశామని చెప్పారు. ఇక మోడీని ఢీకొట్టడం ఎంత కష్టమో ఉగ్రవాదులు కూడా కలలో ఊహించి ఉండకపోవచ్చన్నారు. మన త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛనిచ్చామని.. దీంతో ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రపంచం చూడని విధంగా అద్భుతాలు సృష్టించారని ప్రశంసించారు.

భారతదేశం పట్ల దాయాది దేశం పట్ల ద్వేషం కక్కుతోందని.. భారత్‌కు హాని చేయాలనే పాకిస్థాన్ కోరుకుంటోందని తెలిపారు. భారత్ లక్ష్యం పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధిని పెంపొందించడం, అభివృద్ధిని చెందిన దేశంగా మార్చడమే లక్ష్యమని చెప్పారు. ఇక వెనుకబడిన ప్రాంతాలకు అభివృద్ధిని తీసుకెళ్లడమే ప్రభుత్వ విధానమని చెప్పారు. హోలీ, దీపావళి, గణేష్ పూజ వంటి పండుగల సమయంలో భారతదేశంలో తయారైన ఉత్పత్తులను కొనుగోలు చేసి ఉపయోగించాలని ప్రజలను మోడీ కోరారు. విదేశీ దిగుమతులను కొనుగోలు చేయడం మంచిది కాదని చెప్పారు. ప్రతి ఒక్కరూ స్వదేశంలో తయారైన వస్తువులనే కొనుగోలు చేసేందుకు సంకల్పించుకోవాలని కోరారు.



## కేబినెట్ కూర్పు చేయాలని రాహుల్ గాంధీని కోరాం..

- **కేబినెట్ విస్తరణలో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పాం..**
- **ఒకట్రెండు రోజుల్లో పీసీసీ కమిటీల ప్రకటన ఉంటుంది: మహేష్ గౌడ్**

**హైదరాబాద్, మే 26(సిద్దిపేట పవర్):**

దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓబీసీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ హాజరయ్యారు. సోమవారంసాయంత్రం కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీని కుటుంబ సమేతంగా కలిశారు.

ఇక, టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీని కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిశాను అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన కొన్ని అంశాలపై రాహుల్‌కి వివరించాను.. అలాగే, వీలైనంత త్వరగా రాష్ట్ర కేబినెట్ కూర్పు చేయాలని మనవి చేశాను.. త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.. మంత్రి వర్గ విస్తరణతో పాటు త్వరలోనే పీసీసీ కమిటీల ప్రకటన ఉంటుంది అన్నారు.

అయితే, రాష్ట్ర కేబినెట్ విస్తరణ విషయంలో అధిష్టానానికి మేం మా వర్షన్ చెప్పామని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మంత్రి వర్గ విస్తరణలో బీసీలకు ప్రాతినిధ్యం ఉండాలని కోరుతున్నాం.. రాష్ట్రానికి సంబంధించిన అన్ని అంశాలు.. కేసి వేణుగోపాల్ పార్టీ అధిష్టాన పెద్దలతో మాట్లాడుతున్నారు.. ఒకట్రెండు రోజుల్లో పీసీసీ కార్యవర్గ ప్రకటన ఉంటుంది అని మహేష్‌గౌడ్ వెల్లడించారు.



# ఆ 20 మంది ఎక్కడ?

- సమీర్ ఇంట్లో సమావేశమైన కుర్రాళ్లెవరు?
- శిక్షణ పొందిన వారంతా ఉగ్రవాదులేనా?
- వరంగల్ ఫర్హాన్, యూపీ బాదర్ ఎక్కడ?
- రాష్ట్ర ఇంటెలిజెన్స్‌ను తొలిచేస్తున్న ప్రశ్నలు
- ఉగ్ర కుట్రలో వీరంతా భాగస్వాములేనా?
- ఉగ్ర కుట్రలపై నిఘా పెట్టలేని ఇంటెలిజెన్స్!
- ఆ స్లీపర్‌సెల్స్ గుట్టు కనిపెట్టేందుకు తంటాలు

హైదరాబాద్, మే 26(సిద్దిపేట పవర్):

ఒకరు కాదు.. ఇద్దరు కాదు.. ఏకంగా 20 మందికి పైగా మానవబాంబులుగా తయారయ్యేందుకు సిరాజ్, సమీర్ శిక్షణ ఇచ్చినట్టు తెలిసింది. విజయనగరం ఉగ్ర కుట్రకేసులో కీలకంగా ఉన్న సిరాజ్, సమీర్ ఈ విషయాన్ని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) విచారణలో తెలిపినట్టు సమాచారం. ఇప్పుడు ఆ 20 మంది ఎక్కడ ఉన్నారు? ఏం చేస్తున్నారు? వారు నిజంగా మానవబాంబులేనా? అన్న నిగూఢమైన విషయాలను పోలీసులు, దర్యాప్తు సంస్థలు తేల్చాల్సి ఉన్నది. ఇప్పటికే హైదరాబాద్‌కు చెందిన పలువురు స్లీపర్ సెల్స్ వీరితో జత కలిసినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

సికింద్రాబాద్ బోయగూడలోని రైల్ కళారంగ్ బస్తీకి చెందిన సయ్యద్ సమీర్‌కు ఉగ్ర లింకులు ఉంటడమే ఇందుకు కారణం. ఒకవైపు లిఫ్టు మెకానిక్‌గా పనిచేస్తున్న సమీర్.. కొందరు యువకులతో నిత్యం సమావేశమైనట్టు స్థానికులు చెప్తున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ పాతబస్తీకి చెందిన పలువురు యువకులతో తన ఇంట్లోనే నిత్యం సమావేశాలు నిర్వహించేవాడని బస్తీవాసులు అంటున్నారు. దీంతో వారంతా ఎవరు? సిరాజ్, సమీర్ చెప్పిన ఆ 20 మంది మానవబాంబులు వాళ్లేనా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ సిరాజ్ చెప్పినట్టు వారే మానవబాంబులైతే.. తెలంగాణలో హైఅలర్ట్ ప్రకటించాల్సిన పరిస్థితి ఉంటుంది. ఈ క్రమంలో హైదరాబాద్‌లో ఐపీఎల్ మ్యాచులు రద్దు చేశారనే వాదనా వినిపిస్తున్నది.

**హైదరాబాద్‌లోనే పేలుళ్లకు కుట్రలు?**

సిరాజ్ రెహ్మాన్, సయ్యద్ సమీర్ ఢిల్లీ, బెంగళూరు, ముంబై, విజయనగరం, హైదరాబాద్ వంటి ప్రాంతాల్లో బాంబు పేలుళ్ల కోసం ఇప్పటికే ప్రాంతాలను ఎంచుకున్నట్టు శనివారం నాటి విచారణలో తేలింది. వారి ప్రధాన లక్ష్యం హైదరాబాద్‌గానే ఉన్నట్టు సమాచారం. హైదరాబాద్ కేంద్రంగానే వీళ్లు బాంబులు తయారు చేయడం, వాటి సామగ్రిని హైదరాబాద్ నుంచే ఆర్డర్ పెట్టడం వంటివి అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఈ కేసులో సమీర్ వాంగ్మూలం కీలకం కానున్నట్టు దర్యాప్తు సంస్థ అధికారులు భావిస్తున్నారు.

సమీర్ ఇన్‌స్టాగ్రామ్ గ్రూప్ ద్వారా ఇటు నిందితులకు, సౌదీ నుంచి ఆపరేట్ చేస్తున్న హ్యాండ్లర్లకు టచ్‌లో ఉన్నాడు. హైదరాబాద్ కేంద్రంగా పలువురికి సహాయం అందించడం, వారికి షెల్టర్ ఇవ్వడం, బాంబుల తయారీలో సిరాజ్‌కు సహకరించడం వంటి కీలక పనులను సమీర్ చేశాడు. దీంతో సమీర్ ఇంకా ఎవరెవరితో కాంటాక్ట్‌లో ఉన్నాడు? ఎవరెవరిని కలిసేవాడు? అనే విషయాలపై తెలంగాణ ఇంటెలిజెన్స్ పోలీసులు కూపీ లాగుతున్నారు.

**ఫర్హాన్, బాదర్ ఎక్కడ?**

మొదటి నుంచి వరంగల్‌కు చెందిన ఫర్హాన్ మొయినుద్దీన్, యూపీకి చెందిన బాదర్ ఎక్కడ? అనే కోణంలో ఎన్ఐఏ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. వారి కోసం ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు. ఉగ్ర కుట్రల కేసులో సిరాజ్, సమీర్ అరెస్టు అయ్యారని తెలుసుకొన్న వీరిద్దరూ పరారీలో ఉన్నారు. వీరిద్దరూ దొరికితే కానీ, విదేశీ లింకులు కూడా బయటపడే అవకాశం ఉన్నదని భావిస్తున్నారు. ఇప్పటికే సిరాజ్, సమీర్‌తోపాటు బాదర్, ఫర్హాన్ కుటుంబసభ్యులు, వారి బంధు, మిత్రుల కదలికలపై నిఘా పెట్టారు.

టిఫిన్ బాక్సులతో బాంబుల తయారీ గురించి యూట్యూబ్‌లో వారు నేర్చుకున్నట్టు ఇప్పటికే గుర్తించారు. డమ్మీ బ్లాస్ట్‌ల తర్వాత.. నేరుగా అసలు పేలుళ్లకు ప్రణాళికలు రచించినట్టు తెలిసింది. 'ఇంకో నాలుగు రోజులు ఆగి ఉంటే.. నా సత్తా తెలిసేది' అని కామెంట్ చేసిన సిరాజ్.. పోలీసులకు దొరకకపోయి ఉంటే ఎక్కడ పేలుళ్లకు పాల్పడేవాడో ఊహించుకుంటేనే మతిపోతుందని ఓ పోలీసు ఉన్నతాధికారి చెప్పడం గమనార్హం. దీంతో అంతర్జాతీయ స్థాయిలో నిందితుల బ్యాంకు అకౌంట్లు, సోషల్ మీడియా ఖాతాలపై పూర్తిస్థాయిలో నిఘా పెట్టారు.



**దాడులను తిప్పికొట్టేందుకేనా?**

ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో ఓ వర్గానికి చెందిన వారిపై వరసగా దాడులు జరుగుతున్నాయని, ఆ దాడులను తిప్పికొట్టేందుకే సిరాజ్, సమీర్ మానవ బాంబులుగా మారాలని సిద్ధపడినట్టు దర్యాప్తులో తెలిసింది. అవసరమైతే బాంబులతో ప్రతిదాడులకు దిగాలనే ప్రణాళికలు వేసినట్టు దర్యాప్తులో తెలిసింది. ఈ క్రమంలో మైనార్టీ వర్గానికి వ్యతిరేకంగా ఎవరైనా ప్రముఖులు మాట్లాడితే.. వారికి కౌంటర్‌గా కామెంట్లు పెట్టడంలో చురుగ్గా ఉండే వారిని ఎంపిక చేసుకున్నట్టు తెలిసింది.

ఈ క్రమంలో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రసంగం వీడియో కింద హిందువులకు వ్యతిరేకంగా సిరాజ్ కామెంట్లు పెట్టినట్టు విచారణలో ఒప్పుకున్నాడు. ఇంత జరుగుతున్నా తెలంగాణ ఇంటెలిజెన్స్ విభాగం ఉగ్ర కదలికలను పసిగట్టడంలో విఫలమైందని పలువురు ఆరోపిస్తున్నారు. గతం నుంచీ ఉగ్రవాదుల కన్ను హైదరాబాద్‌పైనే ఉన్నదన్న విషయం తెలిసి కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే వాదనలూ వినిపిస్తున్నాయి.

# కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని కేసీఆర్ అన్నారు..

- విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లన్నీ కాంగ్రెస్ పార్టీ హయంలోనివే..
- మిగులు విద్యుత్ ఉత్పత్తి ఉండేలా.. ప్రణాళికలతో ముందుకెళ్తున్నాం..
- కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని కేసీఆర్ అన్నారు: డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్, మే 26(సిద్దిపేట పవర్):

కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని అన్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుర్తు చేశారు. విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్లు పెట్టకుండా ఎలా ఇస్తున్నారు.. ఉన్నవన్నీ కాంగ్రెస్ పార్టీ హయంలోనివే అని చెప్పాను.. భద్రాద్రి, యాదాద్రి నుంచి కరెంటు ఉత్పత్తి కాలేదని చెప్తే కేసీఆర్ నుంచి సమాధానం లేదు.. మిగులు విద్యుత్ ఉత్పత్తి ఉండేలా ప్రణాళికలు తయారు చేసుకొని ముందుకు సాగుతున్నాం.. 17,162 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ వచ్చినా కోతలు లేకుండా ఇస్తున్నామంటే అది కాంగ్రెస్ పాలన.. 2050 నాటికి గాలి, సోలార్, నీటి ద్వారా విద్యుత్ ఉత్పత్తిని 20 వేల మెగావాట్ల లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం.. 29 లక్షల పంపు సెట్లకు ఇచ్చే కరెంట్ కు రూ.12,500 కోట్లు రైతుల పక్షాన కడుతున్నాం.. మహిళల అభివృద్దే, రాష్ట్ర అభివృద్ధి అని ముందుకు సాగుతున్నాం.. మహిళలకు లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి అన్నారు.

ఇక, 22 వేల కోట్ల రూపాయలతో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. పదేళ్లలో గిరిజనుల గురించి ఏనాడైనా ఆలోచించారా? అని ప్రశ్నించారు. సాగు చేసుకుంటుంటే ఆడవాళ్ళు అని చూడకుండా చెట్టుకు కట్టేసి కొట్టారు.. మా ప్రభుత్వంలో ఇందిరా సౌరగిరి జలవికాస పథకం అమలు చేస్తున్నాం.. అడవీని రక్షిస్తూనే.. అడవి బిడ్డల ఆత్మగౌరంగా బతికేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం.. గత ప్రభుత్వ హయంలో పెండింగ్ లో ఉంచిన రూ. 8వేల కోట్ల బకాయిలు తీర్చాం.. దెయ్యాలకు నాయకత్వం వహించిన వాళ్ళు దేవుడెలా అవుతారు? అని అడిగారు. ప్రజలను వేధించే దెయ్యాలను తరిమికొట్టే సమయం ఆసన్నమైంది.. ఈ రాష్ట్రంలో సంపద సృష్టిస్తాం, ప్రజలకు పంచేస్తామన్నారు. ప్రజల పక్షమే, మా పాలన లక్ష్యం.. పాలమూరు జిల్లాలో కట్టిన ప్రతి ప్రాజెక్ట్ కాంగ్రెస్ కట్టిందే.. పాలమూరుపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం.. ప్రాధాన్యతగా ప్రాజెక్ట్ లు పూర్తి చేస్తాం.. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును నిత్యం పర్యవేక్షిస్తూ.. అవసరమైన చోట భూసేకరణకు నిధులు విడుదల చేస్తున్నామని భట్టి విక్రమార్క వెల్లడించారు.

# మనోడు ఎవడో...
## వెన్నుపోటు పొడిచేదెవరో తెలిసింది

- మన పార్టీ నుంచి వెళ్లిన 10 మంది ఎమ్మెల్యేలను ఉప ఎన్నికల్లో ఓడించాలి..
- ఈ శతాబ్దపు అతి పెద్ద మోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అభయహస్తం హామీ..
- సీఎం మాటలు వింటుంటే ఆయన మానసిక స్థితి మీద అనుమానం కలుగుతుంది: కేటీఆర్

హైదరాబాద్, మే 26(సిద్దిపేట పవర్):

గద్వాల నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు కొనసాగుతున్నాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో పలువురు నాయకులను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మన పార్టీ నుంచి వెళ్లిన పది మంది ఎమ్మెల్యేలను ఉప ఎన్నికల్లో పండబెట్టి తొక్కే విదంగా ఓడించాలి.. మీ ఆవేశం చూస్తుంటే రాబోయే గద్వాల ఉప ఎన్నికల్లో మనం సామాన్య వ్యక్తిని పెట్టినా గెలుస్తాం అన్నారు.. ఈ శతాబ్దపు అతి పెద్ద మోసం కాంగ్రెస్ ఇచ్చిన అభయహస్తం హామీ అని ఎద్దేవా చేశారు. ఎన్ని రోజులు చూడాలి ఈ కాంగ్రెస్ దరిద్రాన్ని అని అందరూ అడుగుతున్నారు అని కేటీఆర్ చెప్పుకొచ్చారు.

ఇక, గతంలో నీళ్లు, నిధులు, నియామకాలు అని మనం పని చేస్తే కాంగ్రెస్ పార్టీ నిందలు, దందాలు, చందాలు అని పని చేస్తుంది అని కేటీఆర్ తెలిపారు. ముఖ్యమంత్రి మాటలు వింటుంటే ఆయన మానసిక స్థితి మీద అనుమానం కలుగుతుంది అని పేర్కొన్నారు. అప్పులు పుట్టట్లేదు అంటాడు ఆయనే లక్ష యాభై కోట్ల అప్పు చేసిన అంటాడు.. మరో మూడేండ్లు ఈ దరిద్రం అనుభవించాల్సిందే.. రాబోయే ఏ




ఎన్నికలు అయినా కారు గుర్తును గెలిపించాల్సిందే అని కోరారు. కేసీఆర్ ముందే చెప్పినా మనం మోసపోయాం.. జూన్ లో మెంబర్షిప్ ప్రారంభం చేసుకుందాం.. గ్రామ స్థాయి నుంచి పార్టీని డెవలప్ చేసుకుందాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు.




# ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి..

హైదరాబాద్, మే 26(సిద్దిపేట పవర్):

కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చకుంటే యుద్ధానికి కూడా సిద్ధమని ప్రకటించారు. సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం పాలమాకులలో పండగ సాయన్న ముదిరాజ్, కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంలో శాసన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాశ్‌తో కలిసి హరీశ్‌రావు పాల్గొన్నారు.

ఈ సందర్బంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రముఖుల విగ్రహాలను పెట్టుకుని గుర్తించుకుంటున్నామని అన్నారు. మన ప్రముఖుల చరిత్రలు బయటకు వస్తున్నాయని తెలిపారు. కృష్ణ స్వామి విగ్రహాలను హైదరాబాద్‌లోనే కాకుండా రాష్ట్రంలో నలుమూలల ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. ఆయన చరిత్ర చాలా గొప్పదని.. బలహీన వర్గాల కోసం ఆయన గ్రంథాల్ని రచించారని.. ఆయన ఆనాటి నిజాం కాలంలోనే గుర్తింపబడ్డారని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రం ఏర్పడ్డ 1956 తర్వాత మొదటి మేయర్ కృష్ణ స్వామి అని హరీశ్‌రావు తెలిపారు. ఆయన ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేశారని అన్నారు. పండగ సాయన్న భూస్వాములకి వ్యతిరేకంగా పోరాటం చేశాడని తెలిపారు. పెద్దొన్ని కొట్టు పేదలకు పెట్టాలనే నినాదంతో ఆయన పని చేశాడని పేర్కొన్నారు. ఆ కాలంలో పండగ సాయన్న అంటేనే హడల్ అని అన్నారు. పండగ సాయన్న సమాజ శ్రేయస్సు కోసం పనిచేశాడని చెప్పారు.

కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే కేవల్ కిషన్ జాతరను అధికారికంగా ప్రకటించి నిధులు విడుదల చేశారని హరీశ్‌రావు తెలిపారు. కేసీఆర్ చేయించిన సమగ్ర కుటుంబ సర్వే వల్ల మన ముదిరాజ్ అధిక సంఖ్యలో ఉన్నారని తెలిసిందని అన్నారు. కేసీఆర్ హయాంలోనే మత్సకారులకు వాహనాలు పంపిణీ చేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చకుంటే యుద్ధానికి కూడా సిద్ధమని స్పష్టం చేశారు.

# చంద్రబాబు చేతిలో సీఎం రేవంత్ ఓ కీలుబొమ్మ..

- సూర్యాపేట జిల్లాలో తడిసిన ధాన్యం రాశులని పరిశీలించిన జగదీష్ రెడ్డి..
- బీఆర్ఎస్ పాలనలో కృష్ణా జలాలను సమర్థవంతంగా వాడుకున్నాం..
- ప్రధాని సహకారంతో చంద్రబాబు కృష్ణా జలాలను తరలించుకుపోతున్నారు

హైదరాబాద్, మే 26(సిద్దిపేట పవర్):



తెలంగాణ రాష్ట్రంలో దొంగలు పడ్డారని.. ఎవరికి దొరికింది వారు దోచుకుంటున్నారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. సీఎం, మంత్రులు ఎవరి దోపిడీ వాళ్లదేనని అన్నారు. ఐకేపీ కేంద్రాల్లోనే వడ్లు ముక్కి మొలకలొచ్చేస్తున్నాయని.. 60 రోజులైనా వడ్లు కొనలేదంటే ఇంతకంటే దారుణం ఉంటుందా అని మండిపడ్డారు. ఐకేపీ కేంద్రాల్లో రైతుల కష్టాలు ప్రభుత్వానికి పట్టవా అని ప్రశ్నించారు. సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ (ఎస్) మండలం ఏపూర్ గ్రామం ఐకేపీ సెంటర్‌లో తడిసి మొలకెత్తిన వడ్లను మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా తమ సమస్యలు పరిష్కరించాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

అనంతరం జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. రుతుపవనాలు వచ్చి దుక్కి దున్నాల్సిన రైతులు ధాన్యం కుప్పల వద్ద కాపలా కాయాల్సి వస్తుందని అన్నారు. వడ్లు కొనే దిక్కు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాంటాలైన తర్వాత మిల్లుల్లో రైతులతో బేరాలు జరుపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెండు మూడు రోజులకొకసారి వచ్చే లారీల కోసం రైతులు పడిగాపులు కాయాల్సి వస్తుందని.. చివరికి రైతులు దళారుల కాళ్లు పట్టుకునే దుస్థితి దాపురించింది అన్నారు. పంట పండించేందుకు కష్టపడ్డ రైతు.. వడ్లు అమ్ముకునేందుకు మరింత కష్టపడుతున్నాడని జగదీశ్ రెడ్డి అన్నారు. అన్నిరంగాలతో పాటు రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం మరింత అన్యాయం చేసిందని ఆరోపించారు. ఐకేపీ కేంద్రాల్లో గింజలేకుండా ప్రభుత్వం వెంటనే కొనాలని డిమాండ్ చేశారు.

చంద్రబాబు చేతిలో రేవంత్ రెడ్డి కీలుబొమ్మ అని జగదీశ్ రెడ్డి ఆరోపించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో చంద్రబాబు ఆడించినట్లుగా రేవంత్ రెడ్డి ఆడుతున్నాడని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నదులు మళ్లీ దోపిడీకి గురవుతున్నాయని అన్నారు. రేవంత్ కేసుల భయంతో ప్రధాని మోదీ కాళ్లు మొక్కే పనిలో ఉన్నాడని విమర్శించారు. మన సంపద ఆంధ్రకు దోచిపెట్టే కుట్ర జరుగుతుందని ఆరోపించారు. ఇప్పటికే కృష్ణా నది దోపిడీ అయిపోయిందని.. బనకచర్లతో గోదావరి దోపిడీకి మరో కుట్ర జరుగుతుందని అన్నారు. బనకచర్ల ద్వారా గోదావరి జలాలు దోపిడీ జరుగుతున్నా రేవంత్ రెడ్డి మొద్దు నిద్రపోతున్నాడని విమర్శించారు. బీజేపీ, టీడీపీ, కాంగ్రెస్ కలిసి తెలంగాణా నీటిని దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు.

కేసుల కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని మోదీ కాళ్లు పట్టుకుంటే.. మంత్రులు చంద్రబాబుతో పైరవీలు చేయిస్తున్నారని జగదీశ్ రెడ్డి విమర్శించారు. మంత్రులు కమీషన్ల పనిలో ఉంటే.. చంద్రబాబు తెలంగాణ నీళ్లను దోచుకుంటున్నాడని ఆరోపించారు. కండ్ల ముందు తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోమని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. మన నీళ్లు మనకు వాడలేని నీచస్థితిలో ఇక్కడి మంత్రులు, కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఉన్నారని విమర్శించారు. పాలన చేతగాకపోతే క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని హితవుపలికారు.

# కాళేశ్వరం పుష్కరాలకు వెళ్లి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదం.



- రెండు కార్లను ఢీ కొని, మరో కారు బోల్తా
- సరస్వతీ పుష్కరాలకు వెళ్లి తిరిగి వస్తుండగా ఘటన
- తృటిలో తప్పిన ప్రమాదం, ముగ్గురు మహిళలకు తీవ్ర గాయాలు
- ప్రమాద స్థలాన్ని పరిశీలించిన ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్

పెద్దపల్లి,మే 26,(సిద్దిపేట పవర్): కాళేశ్వరంలోని సరస్వతి పుష్కరాలకు వెళ్లి ఓ కుటుంబం కారులో తిరిగి వస్తుండగా, పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల గ్రామ శివారులో గల బీఆర్ఎస్ గార్డెన్ వద్ద ఒకదానికొకటి వరుసగా మూడు కార్లు ఢీకొని, మరో కారు పల్టీలు కొట్టి బోల్తా పడింది.కరీంనగర్ లోని జూబ్లీకి చెందిన ఇద్దరు దంపతులు,అలాగే సుల్తానాబాద్ ప్రాంతానికి చెందిన ఇద్దరు దంపతులు టీఎస్ 02 ఈహెచ్ 1481 కారులో కాలేశ్వరంలోని సరస్వతి పుష్కరాలకు వెళ్లి వస్తుండగా,పెద్దకల్వల సమీపంలోని బీఆర్ఎస్ గార్డెన్ వద్దకు రాగానే వెనుక నుంచి అతివేగంగా వస్తున్న మరో కారు,వీరి కారును ఢీకొని మరో కారును ఢీకొన్నది.టీఎస్ 02 ఈహెచ్ 1481 కారులో ప్రయాణిస్తున్న సుజాత, విజయ అనే ఇద్దరు మహిళలు మరియు మురళి అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి స్థానికులు అంబులెన్స్ లో సుల్తానాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్ ప్రమాద స్థలాన్ని పరిశీలించారు.



## ప్రభుత్వ బడుల్లోనే చదివించండి




దుబ్బాక సిద్దిపేట పవర్ మే 26 ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలకు పునర్ వైభవం వచ్చేలా కృషి చేయాలనీ ఉపాధ్యాయులు శ్రీనివాస్ అన్నారు. దుబ్బాక పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల దుబ్బాక ప్రధానోపాధ్యాయులు జమ్మూర్ ఉద్దీన్ ఆదేశాలు తో పాఠశాల ఉపాధ్యాయ బృందం, బోధనేతర సిబ్బంది తో కలిసి డబుల్ బెడ్రూం రాంలింగారెడ్డి కాలనీలో బడి బాట కార్యక్రమాన్ని బ్యానర్ పోస్టర్లతో ప్రచారాన్ని చేపట్టారు.బడి బాట కార్యక్రమంలో భాగంగా సోమవారం 5గురి విద్యార్థులను నమోదు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలకు పునర్ వైభవం వచ్చేలా కృషి చేయాలనీ అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో చేరితే రూ.50 వేల నుంచి రూ. లక్షన్నర వరకు ఖర్చవుతుంది.. ఇప్పుడు ఆదాచేసే డబ్బును మీ పిల్లల ఉన్నత చదువులకు పొదుపు చేయండి. మీ డబ్బులు మీ దగ్గరే.. మీ పిల్లల భవిష్యత్తు మా దగ్గర' అంటూ ప్రచారం చేస్తున్నారు.ఉచిత పుస్తకాలు, ఏకరూప దుస్తులు,ఆరోగ్య పరీక్షలు,ఉదయం రాగి జావ,మధ్యాహ్న భోజనం, రీడింగ్ కార్నర్ల సౌకర్యం,డిజిటల్ తరగతి గదులు తదితర వాటిని అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం శ్రీనివాస్, నర్సింగరావు,కవిత,వెంకటేశం,కుమారస్వామి,నరసింహారావు, కుమారస్వామి,అవినాష్,రామకృష్ణ,రాజు,తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులను విద్యార్థి తల్లిదండ్రులను మోసం చేస్తూ ఎలాంటి ప్రభుత్వ గుర్తింపు, అనుమతులు లేకుండా చేర్యాలలో యదేచ్ఛగా పాఠశాలలను నడిపిస్తున్న శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాలలో విద్యార్థులను చేర్పించవద్దు.

**అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగల్ల నరేష్ విజ్ఞప్తి**

**చేర్యాల:** ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఏదేచ్ఛగా చేర్యాల పట్టణ కేంద్రంలో కార్పొరేట్ శ్రీ చైతన్య పాఠశాలలో తమ పిల్లల్ని చేర్పించి తల్లిదండ్రులు మోసపోవద్దని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ విజ్ఞప్తి చేస్తుంది. చేర్యాలలో ఏఐఎస్ఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటుచేసి ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగల్ల నరేష్ మాట్లాడుతూ. గత రెండు సంవత్సరాల నుండి కార్పొరేట్ స్థాయి ఫీజులు వసూలు చేస్తూ ప్రభుత్వం నుండి ఎలాంటి గుర్తింపు లేకున్నా ఇదేచ్ఛగా ప్రచార హార్భాటాలను చేస్తూ తల్లిదండ్రులను మోసం చేస్తున్న శ్రీ చైతన్య పాఠశాలపై జిల్లా కలెక్టర్ గారికి విద్యాశాఖ అధికారులకు అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఫిర్యాదు చేసిందని దానిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. చేర్యాలలో గతంలో మూసివేసిన శుభోదయం పాఠశాల పేరుతో నడిపిస్తూ విద్యార్థి తల్లిదండ్రులను మోసం చేస్తున్న యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేసి విద్యార్థి తల్లిదండ్రులు చెల్లించిన ఫీజులను తిరిగి వారి తల్లిదండ్రులకు చెల్లించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా ఓక్లే పాఠశాలలో సీబీఎస్సీ అనుమతులు లేకున్నా ఉందంటూ ప్రచారం చేస్తూ విద్యార్థులను మోసం చేస్తున్నారని ఎలాంటి అనుమతులు లేకున్నా యదేచ్ఛగా నడిపిస్తుంటే తూతూ మంత్రంగా చేర్యాల ఎంఈఓ గారు నోటీస్ ఇవ్వడం విడ్డూరంగా ఉందని ప్రభుత్వాన్ని మోసం చేస్తూ విద్యాశాఖ అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలపై చర్యలకు పాల్పడకుండా నోటీసులు ఇచ్చి తల్లిదండ్రులను తప్పుదారి పట్టించడం సరైన పద్ధతి కాదని అన్నారు వెంటనే పాఠశాలను సీజ్ చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య డిమాండ్ చేస్తుందని తెలియజేశారు . దాదాపు సంవత్సరానికి విద్యార్థుల నుండి కోటి 70 లక్షలు వసూలు చేశారని రెండు సంవత్సరాల మూడు కోట్ల రూపాయలు దండుకున్నారని ఇది తీవ్రమైన నేరంగా పరిగణించాలని విద్యాశాఖ ఇట్టి విషయంపై స్పందించి పాఠశాల యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేసి విద్యార్థులు చెల్లించిన ఫీజులను తిరిగి వారికి చెల్లించే విధంగా చేయాలని కోరారు త్వరలో విద్యాశాఖ కమిషనర్ను కలిసి చేర్యాలలో ఎలాంటి అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలలపై అదేవిధంగా నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యాశాఖ అధికారులపై ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ చేర్యాల మండల ప్రధాన కార్యదర్శి ఎస్కే యాసిన్, మండల ఉపాధ్యక్షులు గీరుక అభినయ్, మండల నాయకులు పోతుగంటి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు



## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒక వ్యక్తికి 2 రోజుల జైలు శిక్ష, జరిమానా

**సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 16 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సిద్దిపేట సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు ముందు హాజరుపరచగా విచారణ చేసి 16 మందికి కలసి రూ. 29,500/వేల రూపాయల జరిమాన విధించారు. ఒక వ్యక్తికి 2 రోజుల జైలు శిక్ష విధించారు. 2 రోజుల జైలు శిక్ష పడిన అతని వివరాలు..గోకురు రాజు తండ్రి నారాయణ, గ్రామం గోపులాపురం, మండలం చిన్నకోడూరు. ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## మల్బరి (పట్టు పరిశ్రమ) తోటలతో అధిక లాభాలు

**ఉమ్మడి మెదక్ జిల్లా అసిస్టెంట్ ఈఈడైరెక్టర్ ఎడి ఇంద్రాసేనా రెడ్డి**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** జగదేవపూర్ మండలం ఇటిక్యాల గ్రామంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఎడి ఇంద్రాసేనా రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు పట్టు పరిశ్రమ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టు ఉత్పత్తి లో తెలంగాణ రాష్టం లో సిద్దిపేట జిల్లా ప్రథమ స్థానములో ఉన్నదని సిద్దిపేట జిల్లాలో దాదాపు 403వందల కుటుంబాలు మల్బరి సాగు చేపట్టి ప్రతి నెల రూ.50 వేల నుండి ఒక లక్ష రూపాయలు ఆదాయం పొందుతున్నారని తెలిపారు. ఒక్క ఎకరం లో మల్బరి తోట ద్వారా సంవత్సరము పొడుగున ఐదుగురికి ఉపాధి లభిస్తుందని పట్టు పరిశ్రమ చేనేత రంగానికి వెన్నుముక లాంటిదని ఒక్క ఎకరం వరి సాగు చేపట్టే నిరుతో 3నుండి 4 ఎకరాల మల్బరి సాగు చేసుకోవచ్చునని ఒక్కసారి మల్బరి నాటినచో 15నుండి 20సంవత్సరాల వరకు ఉంటుందని అన్నారు. ఒక్క ఎకరానికి 5,500మొక్కలు అవసరం పడుతాయని ఎకరం మల్బరి తోటలో ఉత్పత్తి చేసే గుళ్ళ ద్వారా ఏడాదికి రూ. 2లక్షల 50 వేల నుండి 3లక్షల 50వేల వరకు ఆదాయం లభిస్తుందని పట్టు పరిశ్రమ జిల్లలో ని గ్రామాల్లో సన్నకారు మరి చిన్నకారు రైతులకు ఉపాధి కల్పిస్తుందని అన్నారు. పట్టు పరిశ్రమ ద్వారా గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువకులకు మంచి జీవనోపాధి కల్పించే పరిశ్రమ గ్రామీణ వాసులు పట్టణాలకు వలస పోకుండా నిరోధించవచ్చని మల్బరి పంట అన్ని రకాల వాతావరణం సాగు చేయ వచ్చని తెలిపారు.అదేవిధంగా యసి, ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా పట్టు పెంపకం గది కి యూనిట్ కాస్టు రూ. 4లక్షల 50వేల రూపాయలు, సబ్సిడీ 65శాతం రూ. 2లక్షల 92వేల 500వందల రూపాయలు రెండు ఎకరాల మల్బరి తోట



పెంచుటకు యూనిట్ కాస్టు రూ. ఒక లక్ష 20వేల రూపాయలు, సబ్సిడీ 78వేల రూపాయలు, జనరల్ యూనిట్ కాస్టు రూ. 4లక్షల 59వేల రూపాయలు సబ్సిడీ రూ.2.25 లక్షలు మల్బరి తోట పెంచుటకు రూ. 1.2రూపాయలు సబ్సిడీ 60వేల రూపాయలు ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమం లో ఏ యస్ ఓ మల్లేశం పంచాయతీ సెక్రటరీ రేఖా రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆదర్శ మహిళా అవార్డు గ్రహీత కొన్నే జయమ్మ వెంకటయ్య పెళ్లి రోజుకి శుభాకాంక్షలు తెలిపిన గజ్వేల్ మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డి

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :**
బి ఆర్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి తెలంగాణ రాష్ట్ర ఆదర్శ మహిళ అవార్డు గ్రహీత కొన్నే జయమ్మ వెంకటయ్య పెళ్లిరోజు సందర్భంగా ఆదివారం వారికీ శుభాకాంక్షలు తెలిపిన గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డి వారి ఆధ్వర్యంలో దౌలాపూర్ ప్రాథమిక కొన్నత పాఠశాలలో మొక్కలు నాటి శాలువాతొ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి పెళ్లి రోజులు మరెన్నో జరుపుకోవాలని అష్ట ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో మరెన్నో పదవులు పొందాలని అదేవిధంగా పెళ్లిరోజు పుట్టినరోజు జరుపుకునే వారందరూ మొక్కలు నాటాలని పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో జూపల్లి మధు జూపల్లి బంగారి రామచంద్రం భాస్కర్ రెడ్డి రామస్వామి సిద్ధులు స్వామి కరుణాకర్ సంజీవులు బాలరాజ్ జూపల్లి భాస్కర్ ఐలయ్య ప్రవీణ్ కిట్టు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల ఇద్దరు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ. 1,00,000/ఒక లక్ష రూపాయల ఖాతాలో జమ

**కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు చిక్కుడు సుధాకర్**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** జగదేవపూర్ మండల పరిధిలోని లింగారెడ్డి పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ఇద్దరు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఒక లక్ష, ఒక లక్ష రూపాయలు చొప్పున కాంగ్రెస్ ప్రభుత్వం లబ్ధిదారులకు జమ చేసిందని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుచిక్కుడు సుధాకర్ అన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించినప్పటికీ ఇచ్చిన మాట మీద కట్టుబడి ఉందని లింగారెడ్డి పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు 74 మంజూరైన అని అందులో భాగంగా 18 ప్రారంభించగా ఇద్దరు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఏడుముల కవిత భర్త నర్సింలు సాతల్లి నీల భర్త ఆంజనేయులు వీరిద్దరికీ వారి ఖాతాలో ఒక్కొక్కరికి లక్ష లక్ష రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. ఆత్మీయ భరోసా మొత్తం రూపాయలు 19 మంది రైతులకు జామ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు సంతోష్ రెడ్డి బిమరి కిష్టయ్య కొత్తపల్లి కృష్ణ పడిందం రాజిరెడ్డి చిక్కుడు నర్సిములు బత్తిని నర్సింలు పంచాయతీ సెక్రెటరీ ఐలయ్య ఫీల్డ్ అసిస్టెంట్ రాజు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## టీజెఎఫ్ (TJF)రజతోత్సవాల పోస్టర్ను ఆవిష్కరించిన మాజీ మంత్రి హరీష్ రావు..

తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రజత్తోత్సవ సంబరాల పోస్టర్ని సిద్దిపేట క్యాంప్ ఆఫీస్ లో పలువురు జర్నలిస్టులు సిద్దిపేట ప్రజా ప్రతినిధుల సమక్షంలో మాజీ మంత్రి హరీష్‌రావు రజతోత్సవ వేడుకల గోడ పత్రికని ఆవిష్కరించారు...

తెలంగాణ ఉద్యమంలో అత్యంత కీలకపాత్ర పోషించిన టీజేఎఫ్ 25 వసంతాల సంబరాలు జరుపుకోవడం ఎంతో గర్వకారమనమని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు..దశాబ్దాల పాటు దగా పడ్డ తెలంగాణ ప్రజల విముక్తి కోసం కెసిఆర్ గారి సారథ్యంలో సాగిన మలిదశ ఉద్యమంలో ప్రజలను చైతన్య పరచడంలో తెలంగాణ జర్నలిస్టులు కీలకపాత్ర పోషించారని హరీష్ రావు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలోtuwj సిద్దిపేట జిల్లా కన్వీనర్ గందె నాగరాజు జర్నలిస్టు నాయకులు నిమ్మ అశోక్, నర్సింగోజు శంకర్, కట్ట నవీన్, మద్దికుంట శ్రీకాంత్, సుదర్శన్ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.



## ప్రజావాణి@73 దరఖాస్తులు

**సిద్దిపేట పవర్ కలెక్టరేట్ మే 26**

ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం ఫిర్యాదుదారుల నుంచి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్ తో కలిసి జిల్లా కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి పలువురు అర్జిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణిలో భూ సంబంధిత, హౌసింగ్, ఆసరా పింఛన్ల మరియు ఇతర అర్జిలు మొత్తం 73 వచ్చాయి. అర్జిదారులకు న్యాయం చేసి తిరిగి అర్జి పెట్టుకోకుండా పని చెయ్యాలని అధికారులను ఆదేశించారు.ఇట్టి కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు






## రోడ్డు భద్రత ,మత్తు పదార్థాల వినియోగ నివారణ పై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) అబ్దుల్ హమీద్

**సిద్దిపేట పవర్ కలెక్టరేట్ మే 26**

సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హల్ లో రోడ్డు భద్రత కమిటీ, మత్తు పదార్థాల వినియోగ నివారణకు సంబంధించి అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) అబ్దుల్ హమీద్ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డ్రగ్స్ సరఫరా, వినియోగాన్ని అంతం చెయ్యాలని ముఖ్యంగా ఏక్కడినుండి రవాణా అవుతుందో నిఘా పెట్టాలని, సోషల్ మీడియాలో డ్రగ్స్ అవేర్నెస్ వీడియోలు, పోటోలలతో ప్రచారం చెయ్యాలని, విద్యాసంస్థలలో డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన, డ్రాపౌట్ విద్యార్థులు మరియు ఇతరులు కాని డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పోలిస్ అధికారులకు తెలిపారు. డ్రగ్స్ బారిన పడిన, పిల్లల ప్రవర్తన లో తెడా వచ్చిన వారిని జిల్లా అసుపత్రి లో డిఅడిక్షన్ సెంటర్ కి పంపించాలని సూచించారు. రాజీవ్ రహదారుల వెంబడి అనధికారిక డివైడర్ కటింగ్స్ లను ముసి వెయ్యాలని అలాగే ఇతర గ్రామాల నుండి రహదారి కలిసే ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్లు వెయ్యాలని రోడ్ల పైన వరి ధాన్యం ఆరాపొయ్యడం వలన ప్రమాదాలు జరుగుతున్నవి కావున అధికారులు, పోలిస్ సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రెహమాన్, జీజీహెచ్ సూపరిండెంట్ శాంతి, అర్ అండ్ బి డిఈ వెంకటేష్, నేషనల్ హైవే, ట్రాఫిక్, పోలీస్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు బట్టి విక్రమార్క ను కలిసిన బిస్మాట్ ప్రతినిధులు

**సిద్దిపేట బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థలను ఫీజుల నియంత్రణ మరియు విద్యా హక్కు చట్టం అమలుపై 25 శాతం రిజర్వేషన్లు అంశాలపై స్పష్టత ఇవ్వాలని తెలంగాణ బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం (బిస్మాట్ )రాష్ట్ర కార్యవర్గం గౌరవ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారి ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు .ఈ విషయంపై ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారు సానుకూలంగా స్పందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిస్మాట్ రాష్ట్ర అధ్యక్షులు S.శేఖర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి జగ్గు మల్లారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ పి. జలందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ జి.నారాయణ రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు మహమ్మద్ షఫీ దయాకర్ రెడ్డి ఈ స్మార్ట్ రాష్ట్ర ప్రతినిధులు భరత్ కుమార్ మీనేంద్రరావు, దయాకర్ రెడ్డి, సింహరెడ్డి, యోగెశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## వన మహోత్సవం 2025 కార్యక్రమం

# విజయవంతం చేయాలి

**జిల్లాలో లక్ష్యంగా పెట్టుకున్న 22 లక్షల 47 వేల 800 మొక్కలు నాటుటకు సమన్వయంతో పనిచేయాలి**

**సిద్ధిపేట బ్యూరో:** వన మహోత్సవం కార్యక్రమం ద్వారా ఈ సంవత్సరం జిల్లాలో లక్ష్యంగా పెట్టుకున్న 22 లక్షల 47 వేల 800 మొక్కలు నాటుటకు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో అటవీశాఖ ఆధ్వర్యంలో సంబంధిత శాఖలతో 2025 సంవత్సరం వనమహోత్సవ కార్యక్రమం నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాఖల వారీగా మొక్కలు నాటి సంరక్షించేందుకు లక్ష్యాలను నిర్ణయించడం జరిగిందని నిర్దేశిత లక్ష్యాల మేరకు ఆయా శాఖల ద్వారా ప్రజలను ప్రజాప్రతినిధులను విద్యార్థులను స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేస్తూ మొక్కలను నాటి సంరక్షించే బాధ్యతలను సంపూర్ణంగా తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా మెదక్ ఎలుకతుర్తి జాతీయ రహదారికి ఇరువైపులా మరియు జనగామ నుండి దుద్దెడ వరకు జాతీయ రహదారికి ఇరువైపులా మొక్కలు నాటేందుకు చాలా అవకాశం ఉన్నందున ప్రజలకు ఉపయోగపడే మరియు పండ్లు చల్లని నీడనిచ్చే ఏపుగా పెరిగే మర్రి, రావి, చింత, వేప, మహాగని, ఇప్ప తదితర మొక్కలతో పాటు పండ్ల మొక్కలను నాటాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల విద్యాలయాలు, వసతి గృహాలలో కరివేపా, మునగా ఉసిరి, చింత మొక్కలను నాటాలని అన్నారు. వీటితోపాటు జిల్లా వ్యాప్తంగా అవకాశం ఉన్న ఇంటి ఆవరణలు తదితర అన్ని ప్రాంతాల్లో విరివిగా మొక్కలను నాటేందుకు సిద్ధం చేయాలని అన్నారు. అవసరమైన చోట నరేగా ద్వారా మొక్కలు నాటుటకు గుంతలు తీయాలని సూచించారు.

**ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమం**

బడి ఈడు పిల్లలందరిని బడిలో చేర్పించేలా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని జూన్ 6వ తేదీ నుండి 19వ తేదీ వరకు పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులు ఆదేశించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరూ తప్పకుండా బడికి వెళ్లి చదువుకోవాలనేదే ప్రభుత్వ లక్ష్యమని దానికి అనుగుణంగా విద్యాశాఖ మరియు సంబంధిత శాఖలు ప్రణాళిక బద్దంగా బడిబాట కార్యక్రమాన్ని చేపట్టాలని అన్నారు. ముందుగా గత సంవత్సరం విద్యార్థులు అసలు చేరని పాఠశాలలను, మూతబడిన ప్రభుత్వ పాఠశాలలు మరియు అత్యధికంగా ప్రవేట్ స్కూల్ కు వెళ్తున్న విద్యార్థులు ఉన్న ప్రాంతాలలో విద్యాశాఖ అధికారులు ముందస్తుగా మండల స్థాయిలో ప్రధానోపాధ్యాయులు, ఇతర విద్యా, పంచాయతీ మరియు సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి కారణాలు కనుక్కొని గ్రామాలలో తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి వారు ప్రభుత్వం బడులకు విద్యార్థులను పంపించేందుకు వారికి ఉన్న డిమాండ్లను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి అందజేయాలని అన్నారు. మౌలిక వసతులు అవసరం ఉన్న పాఠశాలల వివరాలను ఎస్టిమేట్ చేసి అందచేయాలని అన్నారు. బడిబాట కార్యక్రమం సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలలలో చదవడం వల్ల పొందే ప్రయోజనాలను తల్లిదండ్రులకు వివరించి విద్యార్థుల ఎన్రోల్మెంటును చేయించాలని అన్నారు.

**ఇందిరా సౌర గిరి జలవికాసం కార్యక్రమం....**

ఇందిరా సౌరగిరి జల వికాసం కార్యక్రమంలో ద్వారా ఆర్ఓఎఫ్ఆర్ (ROFR) కలిగిన గిరిజన లబ్ధిదారుల భూముల అభివృద్ధి, సౌర విద్యుత్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరా సౌరగిరి జల వికాసం కార్యక్రమంలో ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పొందిన గిరిజన రైతుల పంట భూములను అభివృద్ధి చేసుకోవడం మరియు సౌర విద్యుత్ ఏర్పాటు చేసుకోవడం కోసం ప్రభుత్వం ఒక యూనిట్ కు 6 లక్షల రూపాయల చొప్పున చేయూతను అందిస్తుందని అన్నారు. రెండున్నర ఎకరాలను ఒక యూనిట్ గా తీసుకోవడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో కేవలం దౌలతాబాద్ మండలంలో మాత్రమే 41 మంది గిరిజన రైతులు 46 ఎకరాల ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలను కలిగి ఉన్నారని జిల్లాలో 37 ఇందిరా సౌరగిరి జల వికాసం యూనిట్లు మంజూరయ్యాయని వెంటనే గిరిజన సంక్షేమం, రెడ్కో, హార్టికల్చర్, అగ్రికల్చర్, గ్రామీణ అభివృద్ధి మరియు గ్రౌండ్ వాటర్ శాఖల అధికారులు లబ్ధిదారుల భూములను పరిశీలించి పంట భూములను పంటలను పండించేందుకు అభివృద్ధి చేయడం, బోరు బావులు వేయడం లేదా బోరు బావులు వేయడానికి అనుకూలించకపోతే ఓపెన్ బావులను తవ్వడం మరియు సౌర విద్యుత్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి ఎం.జోజి, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిపిఓ దేవకీదేవి, డీఈఓ శ్రీనివాస్ రెడ్డి, డిటిడిఓ అఖిలేష్ రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసమూర్తి, వ్యవసాయ, హార్టికల్చర్, రెడ్కో, గ్రౌండ్ వాటర్, వివిధ సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.








# కమిషన్లతో జేబులు నింపుకోవడానికే టెండర్లు

**తన్నీరు హరీశ్ రావు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే**

**సిద్దిపేట పవర్ నంగునూరు మే 26:-**

కమీషన్లతో జేబులు నింపుకోవడానికి, ఢిల్లీకి కప్పం కట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం లక్ష కోట్ల టెండర్లను పిలుస్తున్నది తప్ప ప్రజల సంక్షేమ కోసం కాదని మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమాన్ని విస్మరించి కాంగ్రెస్ నాయకుల జేబులు నింపుకోవడానికి మాత్రమే పని చేస్తోందని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామం లో శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ తో కలసి కొరవి కృష్ణ స్వామి ముదిరాజ్, పండుగ సాయన్న ముదిరాజ్ విగ్రహాల ఆవిష్కరణలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు పాల్గొన్నారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగ సాయన్న, కొరవి కృష్ణ స్వామి విగ్రహాలు పాలమాకుల గ్రామంలో ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మిషన్ కాకతీయ ద్వారా ప్రాజెక్టులను చెరువులకు అనుసంధానం చేసి, కొత్త ప్రాజెక్టులు నిర్మించి చెరువులో నీళ్లు నింపి ముదిరాజులకు ఉపాధి కల్పించామని చెప్పారు. దీనివల్ల ముదిరాజుల ఉపాధి పెరిగిందన్నారు. కాలమైనా కాకపోయినా కాళేశ్వరం ప్రాజెక్టుతో చెరువులను నింపి నిండుకుండలా చేసామని తెలిపారు. దీనివల్ల గ్రామాల్లో ముదిరాజులకు ఉపాధి దొరికిందన్నారు. సమైక్య రాష్ట్రంలో చెరువులను పట్టించుకోలేదు. ప్రాజెక్టులను పట్టించుకోలేదు. మన నీళ్లను మనకు దక్కనీయలేదు అని తెలిపారు. కృష్ణా, గోదావరి నదుల్లో తెలంగాణ నీళ్ల వాటా దక్కాలని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసి కాళేశ్వరం లాంటి పెద్ద ప్రాజెక్టులను పూర్తి చేసామన్నారు. ప్రస్తుతం ఏ గ్రామంలోకి వెళ్లినా చెరువులు ఎండి చాపలు చనిపోతున్నాయని వాపోయారు. తెలంగాణలో బోర్లేసి నీళ్లు నింపమని అడిగిన రోజులు కాంగ్రెస్ ప్రభుత్వంలో పునరావృతం అయ్యాయని ఆరోపించారు. కేసీఆర్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు రూ.1,000 కోట్లు ఖర్చు చేసి ముదిరాజులకు బండ్లు, ఆటోలు, పడవలు, వలల కోసం ఆర్థిక సాయం అందించారని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం రూ.120 కోట్లు ఖర్చు చేసి ఉచితంగా చేప పిల్లలు, రొయ్యలు చెరువుల్లో, ప్రాజెక్టులలో పెంచినట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సగం జిల్లాల్లోని చెరువుల్లో కూడా ఇప్పటి వరకు చాపలు పోయలేదన్నారు. పోయిన సంవత్సరం కూడా జిల్లాలో చేప పిల్లలను ప్రభుత్వం పోయ లేదు అని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో వానాకాలం రాకముందే టెండర్లను పిలిచి సిద్దపడే వాళ్ళమని, జూన్ నెల వచ్చినా ఇప్పటికీ ప్రభుత్వం చేప పిల్లల టెండర్లు పిలవలేదని ఆరోపించారు. దీన్ని బట్టి ముదిరాజుల పట్ల ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా ఉందో అర్థమవుతున్నదన్నారు. కనీసం ఈ సంవత్సరం అయినా బడ్జెట్ కేటాయించి అన్ని చెరువుల్లో, కుంటల్లో చేప పిల్లలు వదలాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేప పిల్లల్ని చెరువుల్లో వదలక పోతే ప్రభుత్వాన్ని వదిలి పెట్టేది లేదన్నారు. ముదిరాజులు, మత్స్యకారుల ఉపాధి దెబ్బ తీయకూడదని కోరారు. "జీలుగ విత్తనాలు కూడా ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైంది. విత్తనాలు, చేప పిల్లలు సరఫరా చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. ఏ వర్గానికి చెందిన ప్రజల కడుపు నింపడానికి అందాల పోటీలు నిర్వహిస్తున్నారో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.



**మహనీయుల ఆశయాలను సాధించాలి**

**బండ ప్రకాశ్ శాసనమండలి వైస్ ఛైర్మన్**

మహనీయుల విగ్రహాలు నిరంతరం మనకు స్ఫూర్తిని ఇస్తాయని రాష్ట్ర శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాశ్ అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకర గ్రామంలో సోమవారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావుతో కలిసి కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్, పండుగ సాయన్న ముదిరాజ్ విగ్రహాల ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణ స్వామి ముదిరాజ్, పండుగ సాయన్న ముదిరాజ్ ల ఆశయాల సాధన కోసం కృషి చేయడమే వారికి మన అందించే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. వారి స్ఫూర్తిని నిరంతరం నింపేందుకు విగ్రహాలను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. హైదరాబాద్ నగర తొలి మేయర్ గా కొరికి కృష్ణస్వామి ముదిరాజ్ సమాజ అభివృద్ధికి పాటు పడ్డారని తెలిపారు. పండుగ సాయన్న తన ప్రాణాలను లెక్కచేయకుండా పేదల కోసం పోరాడారని తెలిపారు. చివరికి పేదల సంక్షేమం కోసమే పండుగ సాయన్న ప్రాణాలను వదలి ఎంతో మందికి ఆదర్శ ప్రాయుడయ్యారని నివాళులర్పించారు.

హెచ్ ఎం డబ్ల్యు ఎస్ పరిధిలో రూ.పదివేల కోట్లతో, జీహెచ్ఎంసీ రూ.7,000 కోట్లతో, హెచ్ ఎండీఏ లో రూ. 20 వేల కోట్లతో టెండర్లు పిలిచారు. ఫ్యూచర్ సిటీలో రేవంత్ రెడ్డి భూములు కొనుక్కుని ఆరు లైన్ల రోడ్డు వేసుకోవడానికి రూ.4,000 కోట్లు ఖర్చు చేస్తున్నారని వీటన్నిటికీ డబ్బులు ఉన్నప్పుడు మత్స్యకారులు, ఇతర కులవృత్తుల వారికి ఉపాధి కల్పించడానికి మాత్రం డబ్బులు ఎందుకు ఉండడం లేదని ప్రశ్నించారు. ప్రజలు గమనిస్తున్నారని తగిన సమయంలో బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో పెద్దమ్మ గుడి, ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ లేని ఊరే లేదన్నారు. సిద్దిపేట లో రూ.10 కోట్లతో ముది రాజులకు ఏసీ వేడుక మందిరం నిర్మించామన్నారు.

## కొమురవెల్లిలో ఫర్టిలైజర్ షాప్ లో తనిఖీలు నిర్వహించిన కొమురవెల్లి ఎస్ఐ

- **మండల వ్యవసాయ అధికారి వెంకట్రావమ్మా**
- **నకిలీ విత్తనాలు నకిలీ పురుగుల మందులతో రైతులను మోసం చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం**
- **రైతులు ఎరువుల మందులు విత్తనాలు కొనేటప్పుడు తప్పకుండా షాపు నుండి బిల్లు రసీదు తీసుకోవాలి**
- **కుళ్ల విత్తనాలు, విడి విత్తనాలు కొనుగోలు చేయవద్దు**



**సిద్దిపేట పవర్ కొమురవెల్లి 26 మే** ఈ సందర్భంగా ఇరువురు అధికారులు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ మేడమ్ గారి ఆదేశానుసారం సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ షాపులలో తనిఖీల నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, బిల్ బుక్, తదితర రికార్డ్స్ తనిఖీ చేసి షాప్ లో ఉన్నా సీడ్స్ మరియు ఫర్టిలైజర్ పరిశీలించారు. నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన విత్తనాలు, కాలం చెల్లిన పురుగుమందులు, నకిలీ పురుగు మందులు అమ్మే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరియు తరచుగా షాపులను తనిఖీ చేయడం జరుగుతుందని, రైతులను మోసం చేయాలని చూసే షాపు యజమానులపై కఠినంగా వ్యవహరిస్తామని, రైతులు కూడా అప్రమత్తంగా ఉండి వ్యవసాయ అధికారులు సూచించిన విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. మరియు ఏ షాపులో కొన్న తప్పకుండా బిల్ తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో విడి విత్తనాలు, ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఉన్నట్లు నకిలీ పురుగు మందులు కాలం చెల్లిన పురుగుమందులో విత్తనాలు ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం వస్తే వెంటనే డయల్ 100 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ సమాచారం అందించాలని సూచించారు. లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 కు సమాచారం అందించాలని సూచించారు.తనిఖీలలో పోలీస్ సిబ్బంది



## బాధిత కుటుంబాలకు హరీశ్ రావు పరామర్శ

**సిద్దిపేట పవర్ నంగునూరు, మే 26:** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల, బద్దిపడగ గ్రామాలలో చనిపోయిన కుటుంబాలను మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు సోమవారం పరామర్శించారు. పాలమాకుల గ్రామానికి చెందిన సంపంగి రాఘవేంద్ర ఇటీవల రోడ్డు ప్రమాదం లో మృతి చెందారు. వారి కుటుంబాన్ని పరామర్శించి, 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. బద్దిపడగ గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వెంకటేశ్ తమ్ముడు, విఆర్ఏ భాస్కర్ ఇటీవల గుండె నొప్పి తో మృతి చెందారు. దీంతో వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు కనకయ్య భార్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.





## గజ్వేల్ డివిజన్ నూతన ఏసిపిగా పదవీ బాధ్యతలు చేపట్టిన కె. నర్సింలు

**సిద్దిపేట పవర్, సిద్దిపేట అర్బన్:**



గజ్వేల్ డివిజన్ నూతన ఏసిపి కె. నర్సింలు బాధ్యతలు చేపట్టారు. సోమవారం మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధని కలసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీపీ అభినందించి గజ్వేల్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిగా ఏర్పాటు చేయాలని సూచించారు. అసాంఘిక కార్యక్రమాల జరగకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. పిడిఎస్ రైస్, ఇసుక అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని సూచించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. దొంగతనాలు జరగకుండా విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని తెలిపారు. ఏసీపీ నర్సింలు 1995 బ్యాచ్, ఎస్ఐగా ఉమ్మడి మహబూబ్ నగర్, జిల్లా జిల్లాలో పని చేశారు. సీఐగా సైబరాబాద్, మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాలలో పని చేసి, ఏసీపీగా ప్రమోషన్ పొంది అచ్చంపేట, వికారాబాద్, హైదరాబాద్ ఇంటలిజెన్స్, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ హైదరాబాద్ పని చేస్తూ బదిలీపై గజ్వేల్ కు వచ్చారు.

# పోలీసుల తనిఖీలు



**సిద్దిపేట పవర్, సిద్దిపేట అర్బన్:** గంజాయి ఇతర మత్తుపదార్థాల బారిన పడకుండా తల్లిదండ్రులు పిల్లలను ఒక కంటితో కనిపెడుతూ ఉండాలని వన్ టౌన్ సిఐ వాసుదేవ రావు ప్రజలను కోరారు. గంజాయి ఇతర మత్తుపదార్థాల నివారణ గురించి నార్కటిక్స్ డాగ్స్ అనుమానస్పద ప్రాంతాలలో తనిఖీలు చేపట్టారు. గంజాయి ఇతర మత్తుపదార్థాల పై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, గంజాయి రహిత జిల్లా గురించి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా వన్ టౌన్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాసర్ పుర, ఎల్లమ్మ టెంపుల్ హోటల్స్, పాన్ షాప్స్ కిరాణా షాపులలో ఇతర అనుమానాస్పద ప్రదేశాలలో డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు, మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా లేక అక్రమంగా రవాణా చేసిన పాన్ షాపులలో కానీ ఇతర షాపులలో అమ్మిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే అమ్మిన విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా తెలంగాణ యాంటీ నార్కటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్,1908 లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. డాగ్ స్క్వాడ్ సిబ్బంది, సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.